**6) ఆధునిక కవిత్వ లక్షణాలు**

జ) డాక్టర్ సి నారాయణ రెడ్డి గారు “ఆధునికాంధ్ర కవిత్వము- సంప్రదాయములు -ప్రయోగములు” అనే సిద్ధాంత గ్రంథంలో ఆధునిక కవిత్వం లక్షణాలను సహేతుకంగా వివరించారు

1. **ఖండ కావ్య ప్రక్రియ:**

   19వ శతాబ్దానికి ముందు ఖండకావ్యాలు లేవు.ఆంగ్ల కవిత్వంలో మంచి ఖండకావ్యాలు ఉండడం, చిన్న కావ్యాలు రాయడం చదవడం ,కొత్తగా ,సులువుగా ఉండటం వలన ఖండకావ్యాలు వెలువడ్డాయి.

2. **ఆత్మాశ్రయ రీతి:**

   పాశ్చాత్యులు నవ్య కవిత్వాన్ని వస్త్వాశ్రయ రీతి, ఆత్మాశ్రయ రీతి అని రెండుగా పేర్కొన్నారు. మన ప్రాచీన కవిత్వం వస్త్వాశ్రయమైనదే. ఆంగ్ల కవిత్వ ప్రభావం వల్ల ఆధునిక కవిత్వంలో ఆత్మాశ్రయ గుణం బాగా వ్యాపించింది.

అనుభూతులు, కల్పనలు మొదలైనవి ఆత్మాశ్రయ లక్షణాలుగా **చెప్పవచ్చు**.

3. **వస్తు నవ్యత:**

   ప్రాచీన కవిత్వంలో వస్తువు పురాణాలనుంచి, కావ్యాల నుంచి గ్రహించినదే అయి ఉంటుంది. ఆధునిక కవిత్వంలో చాలా వరకు దేశానికి సమాజానికి సంబంధించిన కథలు, అంశాలు ఉంటాయి

4. **భావ నవ్యత:**

   ఆధునిక కవిత్వంలో వర్ణనలు కోసం వర్ణనలు కనిపించవు. అనుభవంలోనికి రాని భావాలు చాలా తక్కువ. కొత్త భావనలు, కొత్త వర్ణనలు ఎక్కువ. కృత్రిమమైన భావజాలాన్ని బాగా తగ్గించారు.

5. **శైలీనవ్యత:**

   ఆధునిక కవిత్వంలో శైలీ సారళ్యం కనిపిస్తుంది. కొత్త పదబంధాలు ,వ్యాకరణ నియమాలు ఉల్లంఘించడం ప్రధాన లక్ష్యం. పదాడంబరం తక్కువ . సంస్కృత పదాలను తగ్గించి,

తెలుగుకి ప్రాధాన్యం ఇచ్చారు. వాడుక భాషకు పట్టం కట్టడం మరొక ముఖ్య లక్షణం.

**6. కవితా రచనలో నవ్యత:**

ఆధునిక కవులు దేశి కవితా రచనకు ప్రాముఖ్యం ఇచ్చారు. మాత్రాఛందస్సుకి ప్రాచుర్యం లభించింది.

**7. ప్రక్రియా బాహుళ్యం:**

నవ్యకవిత్వం ప్రజల్లోకి వెళ్లాలని కవులు, వివిధ ప్రక్రియలను ఆశ్రయించారు. ఖండకావ్యం, పేరడీ ప్రక్రియలను ఆధునిక కవులు ఆశ్రయించారు. వచన కవిత బహుముఖాలుగా వ్యాపించింది .దేశభక్తి కవిత్వం,సంఘ సంస్కరణ కవిత్వం, భక్తి కవిత్వం వంటి శాఖలు కూడా ప్రాచుర్యం పొందాయి.

కట్టమంచి రామలింగారెడ్డి గారు రచించిన "ముసలమ్మ మరణం" నవ్య కవిత్వానికి నాంది పలికింది. ఇది సాంప్రదాయ ధోరణిలో ఉండటం వలన దీనిని ఎక్కువ మంది ఆధునిక కావ్యం గా పరిగణించలేదు .

కాబట్టి ఆధునిక కవిత్వం గురజాడ, రాయప్రోలు తోనే మొదలైంది .యుగకర్తలు అనకపోయినా ఆధునిక కవిత్వానికి వీళ్ళే ఆద్యులు.

1909 - 1910 మధ్యకాలంలో ఆధునిక కవిత్వం ప్రారంభమైందని నిర్ధారించబడింది.